ఉన్నందువల్ల మనకు స్వలాభ మాలోచిద్దామా? ఏమీ కనపడదు. ప్రస్తుతకాలాన్ననుసరించి చూస్తే మనబిడ్డలకు మనం స్తన్యము ఇవ్వటంలేదు. పాలులేకనే అని కొందరంటున్నాము. ఉండీ మోటు అని మానేస్తున్నారని కొందరు మనపై మోపేనిందవల్లనైతేనేమి మనపిల్లల కుపయోగం ఏమీలేదు. ఇటువంటి నిరుపయోగమైన ఈద్వయాన్ని తీసేసి పురుషుల కామాతురతను తొలగించి స్త్రీలమానమును కాపాడమని బ్రహ్మగారికి తీర్మానం వ్రాశాను అందరు ఏకగ్రీవంగా అంగీకరించాలి. ఈతీర్మానం బ్రహ్మగారు పాటించారంటే మనలను గురించిన ఎట్టి చెడ్డకథలు పత్రికలకు ఎక్కవు. లోకంలో జరుగవు అని ఘంటాపథంగా చెప్పవచ్చును.

నాకు నవ్వువచ్చింది. సన్నకంఠం ఆగిపోయింది. బాగుంది. ఏకగ్రీవంగా ఆమోదించాము అని సభలో కేకలు. మళ్లీ సన్నకంఠం ఈతీర్మానాన్ని రిజస్టర్డుగా పంపిస్తేలాభం జరుగలేదు స్వయంగా ఎవర్నైనాపంపాలి స్త్రీ పక్షంతరపున అనగానే మాఆవిడలేచి మాఆయనకు, 'నెరజాణ'కు పరిచయం ఎక్కువ. నెఱజాణద్వారా మా ఆయన పంపే ఏర్పాటునే చేస్తాను ఆకాపీ నాకివ్వండి అంది.

మా ఆవిడ ఇంటికి వచ్చేవేళయింది గనుక చడీచప్పుడూగాకుండా ఇంటికివచ్చి పడుక్కున్నాను. ముసుగు పెడుతున్నాను నవ్వు పైకికనబడకుండాను. తలదగ్గరనున్న లైటుచిమ్నీ చేతికితగిలి చుర్రుమంది. అమ్మో అని లేచాను. ప్రక్కను తమలపాకులు చేత్తోపట్టుకుని కాంతం నిలుచుంది. నేను నవ్వుతో నప్పుడే వచ్చి నిలుచున్నానని చెప్పింది. కాగితాలేవి అన్నాను. తలపైపున క్రిందపడ్డ పత్రిక తీసి ఇచ్చింది. చూద్దునుగదా ఈగ్రంథం జరిగేముందు నేను చదివినపత్రికే అది. ఒకకథలో సగంచదివేను. ఆపేజీకూడా మారలేదు. అందలి కథావిశేషంలో పైజెప్పిన వర్ణనలు వగైరా కలిగిఉండడం ఇంత కల రావడానికి కారణమైంది అని కాంతంతో అన్నాను.

N. B. ఇంతవరకు నేనీమాత్రమువ్యంగ్యమైన కథనైనను వ్రాయలేదు. కథలోపము లేకుండ ఇట్టి వర్ణనలులేకనె వ్రాయవచ్చును. కావున కథకులు కినుకవహించక స్త్రీ పురుష లోకచోనుండినను చదువుటకు వీలగుకథలనే వ్రాసిన బాగుండును. మరియొకలాగున భావించక పత్రికాధిపతులుకూడ జాగ్రత్తను గైకొందురుగాక. ఈయుద్దేశమును చెప్పుటకుమాత్రమే పైకథ వ్రాయబడినది. క్షమాపణ.

## సమావేశము.

'శ్రీగజపతిరాయవర్మగారు.'

[కాళిదాసు నామాన్ని శకుంతల ప్రతివాని చెవిలోను వేసింది. ఖండాంతరవాసులుగూడ గుమ్మయిపోయారు. ఎవర్కితోచినట్లు వాళ్లు ఆనందాన్ని వెలిబుచ్చుకున్నారు. ఎన్నోభాషల్లోకి అనువర్తించుకున్నారు. నెరజాణ సంపాదకీయం లోపమేమైనా తెలుపుతుందేమోనని నాకు తోచినదిల్లా వ్రాశాను. ముక్కోపులుంటే వార్కి నామ్రొక్కులు.]

పొదలోను వాట్లోను దూరినట్లుదుష్యంతుని చెదరిపోయినజుట్టు చెబుతుంది. చాలాఅలసిపోయాడు. ఆప్రదోషకాలపు నీరెండల్లోముక్తాఫలాల్లా మెరిసి

పోతున్నాయి మొహంమీద స్వేదబిందువులు. దూరాన్నుంచే బియ్యమేరుకుంటున్నా శకుంతల్ని చూశాడు. హుషారుగావున్నా దుష్యంతునికోటి-బుర్రవంచుకున్నా శకుంతలకోటి అని కామదేవుడు రెండుబాణాలు వదిలేడు. మొకటిది రివ్వుమంటూ వచ్చి దుష్యంతునికాళ్ళకు చుట్టుకొని శకుంతలవైపు నడిపించింది. రెండో బాణం తగలంగానే శకుంతలగ్గరి పొడిచినందున చేతిలోని బియ్యపుచేట శకుంతలకు చెప్పకుండా చల్లగాజారి వూరుకుంది. సర్దుకొని మెల్ల మెల్లగా, తప్పటడుగుల్తో దుష్యంతుడు సమీపిస్తున్నాడనగా బియ్యంప్రోగుజేసుకొని లోపలికెల్లి వో జారీచెంబుడునీళ్ళు తీసుకొచ్చిపెట్టింది. అరుగుమీది గద్దిదూరంగాత్రోసి, కొంచంశుభ్రపరచి లేడిచర్మం పరచింది. దుష్యంతుడూవచ్చాడు. కుశలప్రశ్నానంతరం కాళ్ళు ముఖంవగైరాలు కడుక్కొని తుడుచుకోడంలో వ్రేలిశిఖావుంగరంచూచి శకుంతలనివ్వెరపడి నోరు వెల్లబెట్టుకుచూస్తూంది. దుష్యంతుడు కొంచం గొంతుకు సర్దుకొని దాహంఅన్నాడు. శకుంతల గబాగబవెళ్ళి దాలిలోవున్న వేడిపాలు కాసినోన్ని కంచుచెంబులోపోసి తెచ్చిచ్చింది. కూడాని సావకాశంగా వాల్చూపులు విసరుతూ త్రాగుతున్నాడు. శకుంతల వయ్యారంగా కనపడీకనబడనట్లు తలుపు కత్తుకుపోయింది. ఆమెమనసు అల్లానేవుంది కాని...(యిది Love at first sight కాదూ-మరి పాశ్చాత్యసాంప్రదాయం అనడమెందుకు) కణ్వమహర్షి లేకపోవుట తెలుసుకొని యీడిగిలబడుతున్న మనస్సుతో కష్టపడుతూ మాటవరసకు మర్యాదగా మరి వెళ్లొస్తానన్నాడు. కణ్వుడు రాడని తెలిసికూడా, నిట్టూర్పుల్తో నాన్నారొస్తారేమో అంది. ఆమాటే చాలనుకున్నాడుగాని నాన్నారనగానే గుండెఢామ్మన్నట్లనిపించింది. కళ్ళుపచ్చబడి బుర్రతిరిగినట్లయింది. ఆశాపుష్పం వాడిపోడమేకాబోలని వుస్సురన్నాడు. ఆలోచన్లు 'గేలప్' లో వెళ్తున్నాయి. అసలు శకుంతల ఏకవిగాడుచూసినా ప్రమాదమనో- అంగుళం అంగుళానికి అందాన్ని వర్ణించి రిమ్మెక్కిపోతారనో ముతకబట్టలే కట్టుకుంది. కాని దుష్యంతుడు అంతేసామాన్యమా- ఆవలిస్తే ప్రేగులెక్కెట్టేరకం. ఆరితేరినచేయి- ఆసౌందర్యాన్ని గేలక్కొలదీ మితిమీరి పుచ్చుకున్నందువల్ల మతిచెడి యిలాంటిఘట్టం సంఘటించింది. మోటు...గుటకలేస్తున్నాడు. కణ్వుడు బ్రహ్మచారిగదా...ఏమో ఛీ. ఆయన్నలాతలుస్తే పాపంకూడాను. అనాఘ్రాత పుష్పం. దోరపండు- యిలాంటిదాన్ని ...అయినా అడిగితే యేంపోయిందనుకున్నాడు- మనసూన్రుకోక శకుంతల జన్మవృత్తాంతం తెలుసుకుంది. సరే యింకేం.

పిరుదులమీద 'ఢోకిక్కు' తగిలినా 'గోలు' చేసినంత సంతోషం-అమృతభాండంలో మునిగితేలుతున్నంతానందం. అప్పుడే పెళ్ళయిపోయినట్లు-గాలిమేడలు - ప్రపంచంలోని సంతోషంఅంతా తానే అనుభవిస్తున్నంతుత్సాహం- 'జిల్లాబోర్డు ప్రసిడెంటు' లా- రాజును కదా నాకడ్డేంటనేఅతిశయంమెక్కువ. కాని- స్త్రీ- అబల-యిత్యాదులనే వాళ్ళనులాగి లెంపకాయకొట్టి గూబగుయ్యమనిపించి - బుద్ధితెప్పించే సరుకని మెరుగడు పాపం- యింకా పల్లెటూరి పడుచనే... భారతదేశపు పాలకుడు వుండలేక కదిపాడు యీబట్టలేంటి? యీమునిపల్లెలో వుండుటేంటి? యీచాకిరీలేంటిఅని వోచక్కని ఉపన్యాసంయిచ్చాడు. నాతోవచ్చేయ్- నిన్ను పట్టపురాణిని చేస్తాను అంటూనే 'వేగక' వంకాయలు తరిగేడు- కొసకు

ఫలించాయిలెండి. మునిపల్లెలోవుండే ముగ్ధశాకుంత
లకు భీతావహమైంది. దడదడలాడిపోయింది. పూరు
కుంటే యింకా...అవును. మహారాజు బలాత్కరిస్తే
మట్టుకు దిక్కేది? (చూడండి- సాజంగా ఎవరైనా
బలాత్కరిస్తే ప్రేమించేవాళ్లుకూడ అసహ్యించుకుం
టారు) ఆయనకడ్డేంటి- పెద్దలకుగుతేరాక్షస వివా
హం- కాకపోతే.........ఆఖర్కు దుష్యంతుణ్ని
యీపట్టీలుకొట్టించి ప్రాతటపాకాయ చీదేసినట్లు
పూ- యిష్టమే-మానాన్నార్నడగండంది. దుష్యం
తుకిక కళ్ళెం బిగించలేకపోయాడు. కోర్కెల్ని పట్ట
పగ్గాలు లేకపోయాయి- యిదిబాగోలేదని గిరీశం
లామొదలెట్టాడు టాపిక్ ఉదాహరణలిస్తూను. గాం
ధర్వవివాహం- విధులు...అన్నీ నూరిపోశాడు.
చచ్చిచెడి చాయంగలవిన్నపములుచేసే సరికి-మరి
ఆమెకు ఏమితట్టిందో (ఆసంగతి నాకు తెలియదు
లెండి) గబుక్కున పుట్టబొయ్యే కుర్రాడికి రాజ్య
మిచ్చేస్తే పెళ్ళిజరుగుద్దని ఖచ్చితంగా చెప్పేసింది.
'ఎలక్షన్'లాంటి సమయంఅది- పాపం దుష్యంతునికి
పూ అనకతప్పిందికాదు. అరేంజిమెంట్లన్నీ జరిగాయి
స్నేహితులు చేతిలోవాళ్ళేగా - దుష్యంతుడు యీ
గాంధర్వవివాహపు వధువుచే లభించినసుఖాలన్నీ
అనుభవించాడు...... మావాళ్ళను పంపుతా-
వాళ్లతో కలసిరాఅంటూ దాటేశాడు. శకుంతల
మట్టుకుముసిపోతూంది..................
(యిక్కడచదువరులకు- ఉంగరం- పూలచెట్లకు
నీళ్లుపోయడం- తుమ్మెదరావడం- దూర్వాసుని
రాక- శాపం యివన్నీ లేవేం అంటారనుకుంటా-
యిది అచ్చంగా కాళిదాసునిది కాదు కాదూ- ఏం
మగవాడు- రాజు- నూతనప్రియుడు- శకుంతల్ని
మరచిపోయాడేమో- మరేమనుకున్నాడో- జ్ఞప్తి
దొరక్కపోయినందువల్ల అలాజరిగింది- మీకింకా
సందేహాలుంటే నెరజాణ నడగండి- నివృత్తిచేసు
కోండి- ఏం- యిలాజరక్కూడదూ.)

## 2

కణ్వుడు వాళ్ళగుజగుజలు విని యేంటీసమా
చారం అన్నాడు. చనువ్వల్లో- అసత్యమెందుకనో-
యిలాంటి వెలాగా దాగవనో- తప్పులేదనో జరిగిం
దంతా చెప్పేసింది శకుంతల. వయసొచ్చినపిల్ల నేమ
నగలడు పాపం- యీవివాహంవల్ల చాల భారంత
గ్గింది- ప్రేమతో పెంచిన పిల్లతగిన యింట్లోపడింది.
కుర్రాడు చక్రవర్తి- తోటివారిలో తనకున్న తాన
నం- పరునికొరకు అవస్థలు పడక్కరలేదు- యింకేం
కావాలి- శకుంతల తెలివితేటలకు సంతోషించి
తానుకూడ 'వోడోసు' ఆనందపర్చుతు పుచ్చుకు
న్నాడు.........భరతుడు పుట్టిపెరుగుతున్నా
డు. వెళ్లినరాజు అతీగతీలేదు. కుర్రాడు కుదిచికూ
ర్చోలేక రోజుకో దెబ్బలాట తెస్తూండేవాడు. పిల్ల
ల్ని మెత్తుకొచ్చినందుకు భయంకరమృగాలన్నీ యిం
టిచుట్టూ తిరిగేవి. మరవి కుర్రాడి దేహబలానికి
వెరచారో- కణ్వుని తపోబలానికి భీతిల్లేరో చె
ప్పలేదు కాని కుర్రాడుమట్టుకు మొత్తంమీద చో
రవగలవాడే. యిన్ని అవస్థలుకాక కుర్రాడితిండి
'ఎబ్నార్మలు'- కణ్వుడు- లోకం యేమనుకుంటుం
దనో- కుర్రాడిబాధ పడలేకో- శకుంతల పద్యాలు
వినలేకో శిష్యుల్ని జతచేసి అమ్మాయి నత్తవారిం
టి కంపేడు.........యీవివాహం దుష్యంతుని
తాలూకు వాళ్లకెవర్కి తెలియదు. శకుంతల ముం
దుగా కబురంపకుండా నిర్భయంగా నిండుసభలో
కొచ్చేసింది. ప్రసన్నవదనం- పరాజ్ఞతత్వమేకా
కుండా కళ్లమ్మట నీరుకార్చడమనే 'స్పెషల్'అయు

ధమొకటుంది ఆడాళ్ళకు- మొగాళ్ళ వజ్రహృదయ పంజరాన్ని ముక్కలుచేయడానికి. రాగానే మోహనాస్త్రం విడిచింది. నాటినా ప్రజలేమనుకుంటారో- ఎవ్వతో అనామధేయురాలు రాంగానే భార్యగా స్వీకరించాడు- చక్రవర్తి యిలాంటివాడా అని అంటారేమోనని కాబోలు దుష్యంతుడు తెలిసీ తెలియనట్లూరుకున్నాడు. మహాపతివ్రతయగు శకుంతలాదేవప్పుడు తానేర్చిన నీతంతా యేకరువుపెట్టింది. మానవవిధులు చెప్పింది. ప్రార్థించి ప్రాధేయపడింది- వొట్టెట్టుకుంది- (చూశారా మగవాడి హృదయం- యిప్పుడుకూడా చాలమంది లాసంఘానికి- లోకానికి వెరచి ప్రాణాలు విడుస్తున్నారు- ఆడాళ్లు- మొగాళ్లుకూడాను) 'కలకంఠి కంటనీరొ' తపనైనా చేస్తుంది- తీర్చిపెట్టిన ఆకాటుక్కళ్లనుంచి మొన్న 'పున్నులు' భాష్పతోయం జారిందో సరిగా చెప్పలేను- అందర్కీ జాలిపుట్టింది. అక్కడున్నా వాళ్లంతా అనుమానంలేకుండా కుర్రాడ్ని చూసి A chip of Ol block అన్నారు............ యేమో జరిగింది. ఖర్మంచాలక దివ్యవాణే పల్కిందో- వైర్లెస్ వచ్చిందో- రాజుగారిమాయో- సభికులతంత్రమో- శిష్యుల మంత్రమోగాని శకుంతల నీధర్మపత్ని- స్వీకరించు అన్నామాటలు - వినబడ్డాయి సరేఅంటే సరేఅనుకున్నారు. శకుంతల అంతఃపురంలో ప్రవేశించింది.....................

అబ్బాయి చక్రవర్తయ్యాడు.

(పతివ్రతయగు శకుంతల్నలా కష్టపెట్టుట దుష్యంతునిది చాలతప్పని నాఅభిప్రాయం- మిగతా వీలాగా మననంచేసుకుంటే మీకే తెలుస్తవి- కోపించే ప్రతీవార్ని- దొంగిలించినందుకు కాళిదాసకవిని (మెక్కకుంటే నేమి!) క్షమాపణలడుగుతూముగిస్తున్నా)

# నాటకములు–టాకీలు.

శ్రీ రామారాయ్ వర్మగారు.

ఆదర్శప్రాయమైన ఆంధ్రనాటకం ప్రదర్శించుటకు ఒకటీలేదు. ఉన్ననాటకములు కొన్నికొన్ని కారణములచే మంచివి అనిపించుకుంటున్నవి. గత పరిషత్తు సమక్షమున ప్రదర్శించిన ఒకఏకాంకప్రహసనం Pair of lunatics అనే ఆంగ్లనాటకమున కనువాదమని ఒకమిత్రుడు తెలియజేసెను. ఎట్లయినను ఆంధ్రనాట్యకళ అనుకరణములతో నిండినది. ఇట్లే శుద్ధకర్ణాటకసంగీతము కరువైపోయినది. నాట్యకళోద్ధారకులు నేడు కంట్రాక్టరే. కళ అనేది కళంకమైపోయినది. నీతి అవినీతిగామారింది. ఆఖరుకు నిజంచెప్పాలి అంటే నాట్యకళ నట్టేటకలసిందిఅనాలి. నటులను, నట్టువరాండ్రను స్వలాభపరులైన కొంతమంది ఓహో! మంచినటులండీ అంటున్నారు. నిజంగాచూస్తే ఏగొప్పాలేదు. ఈనటులునట్టువరాండ్రు గ్రామఫోనుగాయకులు సినీమానటులైపోయారు. కంట్రాక్టరవలెనే సినీమావిషయములు తెలియనివారు బయలుదేరి ఫిల్ములను డైరెక్టుచేస్తున్నారు. వీరు కథాక్రమముచూడరు, సంగీతముచూడరు, ఇంకావేషాలు, అభినయం అసలే చూడరు. ప్రజలను ఆనందింపజేసి తాముపేరుపొందుటకై సీతనైనను సావిత్రినైనను జంకులేకుండా up to dateకాలేజీగరల్‌లాతయారుచేసి నీచపుపాటలను అర్థములేనివి